https://teluguislam.net



# 3–షైతాన్ ఔలియాలు

సూఫీ వర్గాలకు చెందిన వారి కారణంగా చాలా మంది ప్రజలు ఇస్లాం స్వీకరించారు. వారు చాలా మంది ప్రజలకు ధర్మ మార్గాన్ని బోధించారు. వారు అల్లాహ్‌కు ఎంతో ప్రియులు అని అంటుంటారు. మరియు వారి పేరున అనేక కథనాలు కూడా రచించారు. మరియు వారు అనేక అద్భుతాలు కలిగి ఉన్న మహనీయులు అని అంటారు. వారి అద్భుతాలను మనం అనేక చోట్ల చూస్తునే ఉన్నామని కొంత మంది ప్రజలు కథలు కథలుగా చెప్పుకుంటూ ఉంటారు.

కనుక మనం సూఫీలకు చెందిన ఔలియాల విశ్వాస సిద్ధాంతాలను తెలుసు కుందాము. **‘షియా’ వర్గీయులు మరియు సూఫీల వర్గీయులు పుణ్యాత్ముల పేరిట అధర్మ రీతిలో కొన్ని సిద్ధాంతాలు రచించుకున్నారు. ఆ సిద్ధాంతాలకు ఖుర్‌ఆన్ మరియు హదీసుల ద్వారా ఎలాంటి ప్రమాణికతలు లేవు.** ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) చిట్టచివరి ప్రవక్త, మరియు ఆయన తరువాత ఏ ప్రవక్త కూడా రాడు, ఆయన ప్రవక్తలందరిలోకెల్లా ఒక మహోన్నతమై స్థానాన్ని పొంది ఉన్నారనే విషయం మనందరికి తెలిసిందే. మరియు మనందరి విశ్వాసం కూడా అదే.

కాని కొంత మంది తాము ఔలియాలంటూ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) చిట్టచివరి ప్రవక్తా తరహాలో **చిట్టచివరి ‘వలీ’** ఉన్నారంటూ కొంత మంది ‘సూఫీలు’ బుకాయిస్తున్నారు. మరియు **చిట్టచివరి ‘వలీ’** తరువాత ఇతర ఏఒక్క ‘వలీ’ ప్రళయం వరకు రాడు, ఆ **చిట్టచివరి ‘వలీ’** ఔలియా లందరిలోకెల్లా ఒక మహోన్నతమైన స్థానాన్ని పొంది ఉన్నారనే విషయాన్ని

https://teluguislam.net



తెలిపారు. అంతే కాకుండా **చిట్టచివరి 'వలీ'** గొప్పతనం ప్రవక్తలకంటే గొప్పది అని ప్రచురించారు.

కనుక 'సూఫీ' మార్గానికి చెందిన ఒక గురువు **''అల్‌హకీముత్ తిర్‌మీదీ'' (ఖత్మూల్ విలాయా)** అనే పుస్తకంలో ఇలా రచించాడు: **''ఒక వలి తన ఆంతర్య భావంతో నేరుగా అల్లాహ్‌తోనే కలుసుకుంటాడు. – కనుక ఔలియాలు ప్రవక్తల కంటే గొప్పవారు.''**

ఆ విధంగా అతను ఒక్కడే భావించలేదు. అనేక సూఫీలు కూడా అదే విశ్వాసానికి చెందినవారు ఉన్నారు. వారిలో అతి ముఖ్యమైనవారు **''ఇబ్ను అరబీ''** మరియు **''ముహమ్మద్ బిన్ ఉస్మాన్ అల్ మర్‌గనీ అస్సూదానీ''** (అతను సూడాన్ దేశంలో **''తరీఖా ఖతమియ్యా''** అని ఒక వర్గంగా తయారు చేసుకున్నాడు) మరియు **''అత్ తీజానీ''** అనే ఆ ముగ్గురు పదమూడవ(హిజ్రి) శాతాబ్దములో ఉండేవారు. వారిలో ప్రతి ఒక్కరు **''నేనే చిట్టచివరి వలీ''** అని చెప్పుకునేవారు.

**''ఇబ్ను అరబీ''** అనేవాడు ఇంకా ముందుకు సాగి, **తనను తాను చిట్టచివరి 'వలీ' అని దావా చేయటు కొరకు** – ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) ఒక హదీసులో దైవదౌత్య పరిసమాప్తి సింద్ధాంతానికి గురించి తెలియజేసిన ఉదాహరణను: **(అంటే; ప్రవక్తలందరి ఉపమానం ఒక భవనం వంటిది. ఎలాగైతే ఒక ఇల్లును కట్టడానికి మొత్తం ఇటుక రాళ్ళు పేర్చిన తవువాత చివరి ఒక ఇటుకను మాత్రం పేర్చి ఆ భవనంను సమాప్తం చేస్తారో, అలా దైవ ప్రవక్తలందరిని పంపిన తరువాత అల్లాహ్ నన్ను పంపి ప్రవక్తల పరంపరను సమాప్తం చేసాడు)** ''ఇబ్ను అరబీ'' కూడా ''ఔలియాఅల్లాహ్'' సమాప్తి సిద్ధాంతానికి అలాంటి ఉపమానంతోనే పోల్చుకొని ఇలా అన్నాడు:

https://teluguislam.net



**‘‘ఔలియాల సమాప్తి పరంపరకు చెందిన చివరి ఇటుకను నేనే, అల్లాహ్ ఔలియాలందరిని పంపిన తరువాత చిట్ట చివరి వలీ పరంపరను నాతోనే సమాప్తం చేసాడు’’** అని పోల్చుకున్నాడు.

అలా అనేక సూఫీలు తాము ఔలియాలంటూ, తమ గొప్పతనాలను ప్రవక్తల గొప్పతనాలకంటే ఎక్కువ భావించాలని కొన్ని సిద్ధాంతాలను తెలియజేసారు.

1- ప్రవక్తలు బహిర్గతమైన(జాహిరి) ధర్మ శాస్త్రాన్ని (నమాజు, ఉపవాసాలు వంటి ఆరాధనలు) మాత్రమే బోధించారు.

కాని చిట్టచివరి ‘వలీ’ అంతర్గతమైన(బాతిని) శాస్త్రాన్ని (పవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) తెలియజేయని విషయాలను) బోధించారు. అంటే; ఔలియాలు నేరుగా అల్లాహ్ నుండి మనోజ్ఞానం పొందుతున్నారు.

2- ప్రవక్తలు ఇతరుల సహాయం(జిబ్రయీల్)తో దైవవాణిని పొందుతారు. ఔలియాలు నేరుగా అల్లాహ్‌తోనే జ్ఞానాన్ని పొందుతారు. అందుకని ప్రవక్తలు బహిర్గగా (జాహిరి) ఉన్న విషయాలను సరిదిద్దుతారు. కాని ఔలియాలు ప్రజల ఆంతర్యాల(బాతిని)ను సరిదిద్దుతారు.

3- ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) తరువాత రెండు తరాలకు చెందిన ముస్లిం ప్రజలు తాబయీన్, తబెతాబయీన్ మాత్రమే పుణ్యాత్ములు. కాని **‘చివరి వలీ’** తారువాత అయిదు తరాల వరకు చెందిన ముస్లిం ప్రజలకు నరకాగ్ని శిక్షలు ఉండవు.

https://teluguislam.net



4– ప్రవక్తలకు దైవవాణి అల్లాహ్ ఇష్టానుసారం ఇవ్వబడుతుంది. కాని అంతిమ **'వలీ'** ఆంతర్య సాధన కారణంగా దైవవాణి కుమ్మరించిబడింది. అందుకని అంతిమ **'వలీ'** అంతిమ ప్రవక్త కంటే గొప్పవారు.

సూఫీల విశ్వాసం ప్రకారం **మానవులలో మొదటి స్థానానికి చెందిన మహానీయులు 'ఔలియాలు' తరువాత 'నబీ' ఆ తరువాత 'రసూల్'** అని అంటారు. (షర్హ్ అఖీదతుత్ తహావియ్యా, బాబ్ అఖీదతు ఖత్మల్ ఔలియా:1/667).

అలా వారు తమను తాము ఔలియాలంటూ ప్రవక్తలకంటే గొప్పవారుగా తెలియజేసారు. తరువాత ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) గారిని అనుసరించకుండా తమ ఇష్టానుసారంగా ప్రవర్తించి, వారి ఆరాధన విధానం ఆంతర్య భావాలతో కూడి ఉన్నది. అందుకని ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఆరాధన విధానాన్ని విస్మరించి సూఫీ ఔలియాలు పాటించే అధర్మ విధానాలు గొప్పవని అంటున్నారు.

**అలాంటి విధానాలు మరియు విశ్వాసాలు షైతాన్ మార్గానికి చెందినవి కాదంటారా? వాటిని అనుసరించేవారు షైతాన్ ఔలియాలంటారా? లేక అల్లాహ్ ఔలియాలంటారా?**

నిశ్చయంగా వారు షైతాన్ ఔలియాలు, వారు అమాయక ప్రజలను తాము ఔలియాలంటూ తమవైపు మరల్చుకొని కొంతమంది ప్రజలను **'ఖలీఫాలు'** గా మరియు **'మురీద్లు'గా** నియమించుకొని **'సూఫీల'** వర్గ విస్తారణ కొరకు ఏజంట్లుగా వారిని ఎన్నుకుంటారు. ఆ ఏజంట్ల ద్వారా అమాయక ప్రజలను ప్రభావితం చేసి తమ చుట్టూ తిప్పించుకుంటారు. అమాయక ప్రజలు నమ్మేటట్టుగా **'మహిమల'** పేరుతో కొన్ని జిమ్మిక్కులు చేసి ఔలియాల

https://teluguislam.net



**'కరామతులు'** అంటారు. అంతే కాకుండా అసహజమ్మైన కొన్ని కార్యాలకు **(అంటే ఎలాంటి ఆధారంలేకుండా గాలిలో తేలినట్లు కనబడటం, ఒక ఊరులో ఉండి అనేక పట్టణాలను అదే సమయంలో తిరుగుతున్నట్లు మరియు అక్కడి సమస్యలను చక్కదిద్దున్నట్లు అని చెప్పుకోవటం)** తాము అర్హులని అంటారు.

మరియు ప్రజలు వారి సూచనలను పాటిస్తే, ఔలియాల సిఫారసు తప్పదని బుకాయిస్తుంటారు. ప్రళయ దినం ఔలియాల సిఫారసు లేనిదే అల్లాహ్ వద్ద కూడా క్షమాపణ ఉండదని అమాయక ప్రజలను నమ్మబలుకుతారు. వారు చనిపోతే వారి సమాధులను నిర్మిస్తారు. కాని ఔలియాలకు మరణం లేదనీ నమ్మిస్తారు. ఔలియాలు సమాధులలో సజీవంగా ఉన్నారు, మన కష్టాలను, నష్టాలను, సుఖ దుఃఖాలను, గమనిస్తూనే ఉన్నారు. మరియు వారి ద్వార అనేక కరామత్లు జరుగుతునే ఉంటాయి అని అంటారు. అంతే కాకుండా వారి సమాధులను జియారత్ చేస్తే, వారి ఆశీస్సులు పొందగలరు, సంతానం లేనివారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది, అస్వస్థలు స్వస్థతను పొందుతారు, కష్టాలు మరియు దుఃఖాలు అట్టే దూరమ్మై పోతాయనీ నమ్మిస్తారు. ఇలా అనేక సమస్యలకు సమాధానం వారి ద్వార లభిస్తుందని ప్రచారం చేస్తారు.

సమాధుల వద్ద ప్రజల నమ్మకాల ప్రకారం జరిగినా అశ్చర్య పడవలసిన విషయం ఏమి కాదు. ఎందుకంటే? అలాంటి వారి స్నేహితులు షైతానులు, ఆ షైతానులే వారి మంత్రాలకు సహాయ పడతాయి. వారి వద్ద ఉన్నవి కరామత్లు కావు, షైతానుల మంత్రాలు మరియు కనికట్టు అని మనం భావించాలి. ఎందుకంటే? షైతానులు వారి ద్వారా షిర్క్ మరియు అల్లాహ్ అవిధేయత కోరుతాయి, కనుక వారు వారి కోరికను షిర్క్ కార్యాల ద్వారా తీర్చుతారు. వారు షైతానులకు అనుగుణంగా అనుసరిస్తారు. తరువాత

https://teluguislam.net



వారికి షైతాన్ తాకిడి జరుగుతుంది, దానివల్ల భ్రమపరచబడిన వ్యక్తి వలే వారి జీవితాలు ఉంటాయి. అందు వలన ఆ షైతానులు వారికి అసాధ్యకరమైన కొన్ని పనులలో సహాయపడతాయి. వాటిని చూసి ప్రజలు ఔలియాల కరామత్తు అని నమ్ముతారు. **అలా వారు షైతానులకు ఔలియాలు అవుతారు.** మరియు అమాయక ప్రజలు తమ తొందరపాటు అవసరాలకై వారి చుట్టు తిరుగుతూ ఉంటారు.

అలాంటి మంత్రాలు ఔలియాల, దర్గాల వద్దనే జరుగుతాయా? అలా ఏమి కాదు. **ఎక్కడయితే షిర్క్ మరియు మూఢ విశ్వాసాలకు ప్రజలు లోనవుతూ ఉంటారో, అక్కడంతా షైతానులు వారి మంత్రాలకు తోడ్పడు తుంటాయి. అందుకనే అనేక మంది సమాధుల వద్ద మరియు సాధువుల వద్ద, గుళ్ళ గోపురాల వద్ద, సన్యాసుల ఆశ్రమాల వద్ద 'అద్భుతాల' పేరుతో జరిపే మంత్రాలను మనం చూస్తునే ఉంటాము.** అవన్ని షైతానుల సహకారంతో చేసే కార్యాలే. కనుక షైతానులు పూర్తిగా అలాంటి వ్యక్తులకు తోడ్పడుతునే ఉంటాయి. అలాంటివారే **''షైతాన్ ఔలియాలు.''**

అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

**﴿ أَلَمْ أَعْهَدْ إِلَيْكُمْ يَٰبَنِىٓ ءَادَمَ أَن لَّا تَعْبُدُوا۟ ٱلشَّيْطَٰنَ ۖ إِنَّهُۥ لَكُمْ عَدُوٌّ مُّبِينٌ ﴿٦٠﴾ وَأَنِ ٱعْبُدُونِى ۚ هَٰذَا صِرَٰطٌ مُّسْتَقِيمٌ ﴿٦١﴾ ﴾ يس: ٦٠ - ٦١**

''ఓ ఆదం సంతతిలారా! మీరు షైతాన్‌ను పూజించకండి, వాడు మీ బహిరంగ శత్రువు అని నేను మీ నుండి వాగ్దానం తీసుకోలేదా? – మీరు నన్నే ఆరాధించండి. ఇదే రుజు మార్గం అని కూడా. షైతాన్ మీలో ఎంతోమంది సృష్టిని పెడదారి పట్టించాడు. మరి మీకు ఆ మాత్రం ఇంగిత జ్ఞానం లేకపోయిందా? (సూరతు యాసీన్:60-61)

https://teluguislam.net



షైతాన్ మీకు బద్ధ విరోధి అనీ, అతని అడుగుజాడల్లో నడవటం వినాశానికి హేతువన్న సంగతిని ఎంత మొత్తుకున్నా మీరు వినలేదెందుకు? ఆ మాత్రం మీకు బుద్ధి లేకపోయిందా? నేనే మీ ప్రభువుననీ, ఉపాధిని ప్రసాదించేవాణ్ణి నేనేనని, రేయింబవళ్ళు మిమ్మల్ని కనిపెట్టుకుని ఉండేది నేనేనని, కనుక మీరు నాకే విధేయులై ఉండాలని కూడ నేను మీకు చెప్పాను కదా! మీరు షైతాన్ శత్రుత్వాన్ని నా ఆరాధనలోని సత్యతను గ్రహించకుండా మూర్ఖంగా ప్రవర్తించారు.

హజ్రత్ ఆయిషా(రజియల్లాహు అన్హా) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) తమ మరణ సమయాన ఇలా ప్రవచించారు:

**‘‘అల్లాహ్ యూదుల్ని, క్రైస్తవుల్ని శపించాడు. వారు తమ ప్రవక్తల సమాధుల్ని సజ్‌దా (ఆరాధ్య) నిలయాలుగా చేసుకున్నారు.’’** (బుఖారీ)

పైన ఇవ్వబడిన హదీసును గమనించినట్లయితే ప్రవక్తల సమాధులను ఆరాధ్య నిలయాలుగా చేసుకోకూడదు. అలాంటప్పుడు పుణ్యాత్ముల సమాధులను ఆరాధన పరంగా గౌరవించడం, వారిని మొరపెట్టుకోవడం వంటి అధర్మ కార్యాలు ధర్మం ఎలా అవుతాయి? మరియు యూదులు, క్రైస్తవులు అల్లాహ్ ఆగ్రహానికి గురికాబడిన ముఖ్య కారణం సమాధులను ఆరాధ్య నిలయాలుగా చేసుకోవడమే అన్న విషయం హదీసుల ద్వార తెలుస్తున్నది.

**సత్య ధర్మాన్ని విశ్వసించే ఇస్లామీయ సోదరులారా! మీరే ఆలోచించండి! సూఫీల మరియు షైతాన్ ఔలియాల సిద్ధాంతాలు పూర్తిగా మార్గ భ్రష్టులకు అనుగుణమైనవి కావా? వారి మార్గం షైతాన్ మార్గం కాదా? వారు అల్లాహ్ మరియు ప్రవక్త ముహమ్మద్**(సల్లల్లాహు అలైహి వ సల్లం) **గారిని ప్రేమిస్తారా? మనం వారిని పుణ్యాత్ములుగా భావించాలా? వారు అల్లాహ్‌కు సన్నిహితులా? వారు అసలు ముస్లిములా?**